## 24. Chapter 9 - Slokam 29

samo:ham sarva bhu:the:shu
na me: dve:shyo:sthi na priyaha |
ye: bhajanthi thu ma:m bhakthya:
mayi the: the:shu cha:pyaham ||

సమోఽహం సర్వభూతేషు న మే ద్వేష్యోఽస్తి న ప్రియః |
యే భజంతి తు మాం భక్త్యా మయి తే తేషు చాప్యహమ్ ||

తా: జాతి, ఆకారము, స్వభావము, జ్ఞానము మొదలగు వాటిచే గొప్పవారైనను తక్కువవారైనను నన్నాశ్రయించుటలో సమానులే. గొప్పవారని గౌరవించను. తక్కువవారని తిరస్కరించను. కాని నన్ను భజించక నిలువలేని నా భక్తులు మాత్రమే నాపట్ల నాతో సాటివారు వర్తించునట్లే వర్తింతురు. నేను వారిపట్ల నాకంటే గొప్పవారిపట్ల వర్తించినట్లు వర్తింతును.

I envy no one, nor am I partial to anyone. I am equal to all. But whoever renders service unto Me with great devotion is in Me, and I am in them.

**The Dew of Essence** విశేషార్థము

**God is absolutely impartial - He is the divine shelter to His devotees.**

పక్షపాతరహితుడు పరమాత్మ - పాదదాసుల పాలిట పర్యంకము.